# పత్రికా ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దిగువ పరిశీలనాంశాలతో 28-02-2013 తేది గల ప్రధాన పరిపాలన (స్పెషల్-ఎ) శాఖ జి.ఓ.యం.యస్.నెం.95 లో వేతన సవరణ కమీషనరుగా పదవీ విరమణ చేసిన ఐ.ఎ.ఎస్ అధికారి శ్రీ ప్రదీప్ కుమార్ అగర్వాల్‌ను నియమించింది.

i) రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థలు, సహాయ సంస్థలకు చెందిన వివిధరకాల ఉద్యోగులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం బోధనేతర సిబ్బంది, వర్క్ చార్జ్డ్ సిబ్బంది, పూర్తి కాల ఆగంతక సిబ్బంది జీత భత్యాలకు, సర్వీసు నిబంధనలకు వర్తించే సూత్రాలను రూపొందించడం, ఆర్థిక భారం ఉండి వారికి లభ్యంగావున్న ఆర్థిక ప్రయోజనాలను లెక్కలోకి తీసుకోవడం, సముచిత, సాధ్యమైన మార్పులను సూచించడం. అయితే యుజిసి/ఎఐసిటిఇ, ఐసిఎఆర్ స్కేళ్ళను పొందుతున్న ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ సహాయ ప్రయివేటు కళాశాలలోని బోధనా సిబ్బందితో ఈ కమీషన్ వ్యవహరించకూడదు, మొదటి జాతీయ న్యాయ వేతన కమీషను సిఫారసు చేసినట్లుగా వేతన స్కేళ్ళు పొందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయసేవ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవ అధికారులతో కూడా ఈ కమీషను వ్యవహరించకూడదు.

ii) వేతనంలో ప్రస్తుతమన్న డిఎ ను ఎంతమేరకు విలీనం చేయవచ్చుననే విషయాన్ని పరిశీలించడం, డిఎ తో విలీనమైన నూతన వేతన స్కేళ్ళను రూపొందించడం, సవరించిన వేతన స్కేళ్ళలో వేతన నిర్ధారణ పద్ధతిని సూచించడం.

iii) ఆ పథకం అమలు సమయంలో ఏర్పడే వ్యత్యాసాలను దృష్టిలో వుంచుకొని ఎప్పటికప్పుడు సవరించినట్టి ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు పథకాన్ని అధ్యయనం చేయడం, సదరు పథకాన్ని ప్రస్తుత రూపంలోనే కొనసాగించవచ్చునా అనే విషయాన్ని పరిశీలించి సిఫారసులు చేయడం.

iv) నగదు లేదా ఇతర రూపంలో ఇప్పుడు అనుమతించిన వివిధ ప్రత్యేక వేతనాలు నష్ట పరిహార, వివిధ ఇతర భత్యాలు, ఇతరాల అవసరాన్ని పరిశీలించడం, వాటిని కొనసాగించాలా వద్దా అనే విషయం గురించి సిఫారసులు చేయడం కొనసాగించాలని, సిఫారసు చేసినట్లయితే, భవిష్యత్తులో వర్తించే వాటి రేట్లు, నిబంధనలు ఇతర షరతులకు సంబంధించి సముచితమైనవని భావించిన సవరణలను సూచించడం.

v) ఫించనుదార్లకు ప్రస్తుతమున్న ఫించను స్వరూపాన్ని పరిశీలించి సమీక్షించడం, సముచిత, సాధ్యమైన సిఫారసులను చేయడం.

vi) 07-03-2012 తేది గల ప్రధాన పరిపాలన (స్పెషల్.ఎ) శాఖ, జి.ఓ.యం.యస్.నెం.142 ద్వారా ఏర్పాటైన ఓ.ఎం.సి. సిఫారసులను పరిశీలించడం.

vii) కాంట్రాక్ట్ / పొరుగు సేవల సిబ్బందితో కలుపుకుని సమకాలిక అవసరాలకు అనుగుణంగా అన్ని శాఖలలో ప్రస్తుతమున్న మానవ వనరులను సమీక్షించడం.

viii) పదవీకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నివేదించదగు ఏవేని ఇతర విషయాలపై సిఫారసులు చేయడం.

ix) సిఫారసులు చేసేటపుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా ఈ కమీషను లెక్కలోనికి తీసుకోవాలి.

4. విజ్ఞాపనలు స్వీకరించేందుకు, సాక్షులను పరిశీలించేందుకు, సమాచారాన్ని కోరేందుకు వేతన సవరణ సంఘం తన స్వంత కార్య విధానాన్ని రూపొందించుకోవచ్చును. వేతన సవరణ సంఘం కోరినప్పుడు అవసరమైన అన్ని సమాచారాలను సచివాలయం లోని శాఖలు, శాఖాధిపతుల కార్యాలయాలు సమర్పించాలి. కోరిన సహకారాన్ని, సహాయాన్ని అందించాలి.

సంఘంతో తమ అభిప్రాయాలను పంచుకోవాలనునే వారి నుండి ఏదేని లేదా అన్ని పరిశీలనాంశాలపై సూచనలను, అభిప్రాయాలను కోరడమైనది. జిల్లా గ్రంథాలయ సంస్థలు, సహాయ సంస్థలు, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక, ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వ విద్యాలయాలతో కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు, సర్వీసు ఆర్గనైజేషన్లు, అసోసియేషన్లు, ఫించనుదారుల అసోసియేషన్లు, వ్యక్తులు దిగువ చిరునామాకు 30-04-2013 తేదిన లేదా అంతకు లోపు పై పరిశీలనాంశాల పరిధిలోకి వచ్చే తమ ఏవేని సమస్యలపై వినతి పత్రాలు, మెమోరాండం మున్నగువాటిని సమర్పించవచ్చును.

వేతన సవరణ కమీషనరు గారికి,
10వ రాష్ట్ర వేతన సవరణ సంఘం,
ఉత్తర హెచ్ బ్లాక్ భవనం, గది నెం.301,
ఆంధ్రప్రదేశ్ సచివాలయం,
హైదరాబాదు - 500 022.

సం॥

ప్రభుత్వ ఉప కార్యదర్శి

## PRESS NOTE

The Government of Andhra Pradesh appointed Sri Pradeep Kumar Agarwal, IAS (Retd) as Pay Revision Commissioner in G.O. Ms. No. 95, General Administration (Spl-A) Department, dt:28-02-2013 with the following terms of reference.

(i) To evolve the principles which may govern the structure of emoluments and the conditions of service of various categories of employees of the State Government, Local Bodies and Aided Institutions, Non-teaching staff of the Universities including Acharya N.G. Ranga Agricultural University, Jawaharlal Nehru Technological University, Work charged employees and full-time contingent employees, which have a financial bearing taking into account the total packet of benefits available to them and suggest changes therein which may be desirable and feasible; The Commission however shall, not deal with the teaching staff in Government Colleges and Government Aided Private Colleges drawing UGC/AICTE and ICAR scales. The Commission shall also not deal with the officers of A.P. State Higher Judicial Service and A.P. State Judicial Service who are drawing Pay Scales as recommended by the First National Judicial Pay Commission.

(ii) To examine as to what extent the existing DA may be merged in pay and, to evolve consequent new set of pay scales merging DA therein and to suggest the mode of fixation of pay in the Revised Pay Scales.

(iii) To study the Automatic Advancement Scheme as modified from time to time keeping in view the anomalies that have arisen during the implementation of the said scheme and also to examine whether the said scheme should continue in its present form and to make the recommendations in this regard.

(iv) To examine the need for various Special Pays, Compensatory and various other Allowances and other perquisites in cash or kind now allowed and to make recommendations regarding their continuance or otherwise and if continuance is recommended what modifications, if any are deemed, desirable with regard to their rates, terms and other conditions which should govern them in future.

(v) To examine and review the existing pension structure for pensioners, and make recommendations which may be desirable and feasible.

(vi) To examine the recommendations of the OMC constituted vide G.O.Ms.No.142, G.A. (Spl.A) Department, dated:07.03.2012.

(vii) Review of the existing human resources of all departments in tune with the contemporary requirements including contract/ outsourcing personnel.

(viii) To give its recommendations on any other matter referred to it by the State Government during the tenure of its office.

(ix) In formulating its recommendations, the Commission shall take into account the overall financial position of the State.

4. The Pay Revision Commission may lay down its own procedure for receiving representations, examining witnesses and calling for information. The Departments of Secretariat and Heads of Departments shall furnish all necessary information as and when required by the Pay Revision Commission and extend such co-operation and assistance as may be required by him.

Suggestions and views on any or all the terms of the reference are invited from all those who would like to share their views with the Commission. The service Organisations, Associations, Pensioners' Associations and individuals of the State Government, Local Bodies including Zilla Grandhalaya Samsthas, Aided Institutions, Universities including Jawaharlal Nehru Technological and Acharya N.G.Ranga Agriculture University can submit representations, Memoranda etc., on any of their grievances falling within the purview of the above terms of reference on or before **30.04.2013** to the following address.

To
The Pay Revision Commissioner,
10th State Pay Revision Commission,
North 'H' Block Building, Room No. 301,
A. P. Secretariat, Hyderabad, 500022

KV Sury...

**DEPUTY SECRETARY TO GOVERNMENT**